# విజయవాడ నగర పోలీసు కమిషనర్ కార్యలయం

పత్రికాప్రకటన తేది:23.12.2021

## భవానీ దీక్షల విరమణ సందర్భముగా ట్రాఫిక్ ఏర్పాట్లు

విజయవాడ నగరంలో శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం వారిచే ది 25.12.2021 నుండి 29.12.2021 వరకు భవానీ దీక్షా విరమణలు 5 రోజులపాటు జరుగ నున్నాయి. ఆ సందర్భంగా నగరం నుండే కాక రాష్ట్ర నలుమూలల నుండి అధిక సంఖ్యలో భవానీ భక్తులు వచ్చు అవకాశం వున్నందున అసౌకర్యము కలుగకుండా విజయవాడ నగరంలో ఈ క్రింది మళ్లింపులు విధించడమైనది

## ట్రాఫిక్ మళ్ళింపులు:

1. సీతమ్మవారి పాదాలు – పి.ఎస్.ఆర్ విగ్రహం – ఘాట్ రోడ్ – స్వాతి జంక్షన్ వరకు ఆర్.టి.సి బస్సులు, కార్లు అనుమతించ బడవు. వాటిని కనక దుర్గా ఫ్లైఓవర్ మీదుగా పంపబడును.
2. కుమ్మరిపాలెం మరియు వినాయక టెంపుల్ నుండి ఏ విధమైన వాహనములు ఘాట్ రోడ్ వైపుకు అనుమతించ బడవు, సదరు వాహన దారులు వారి యొక్క రాకపోకలకు కనక దుర్గా ఫ్లై ఓవర్ ను వుపయోగించుకొనవలయును.
3. ఉండవల్లి నుండి ప్రకాశం బ్యారేజి మీదకు వాహనములు అనుమతించ బడవు.
4. సెక్రటేరియట్ ఎంప్లాయీస్, హై కోర్ట్ ఎంప్లాయీస్ ది:25.12.2021 నుండి 30.12.2021 వరకు వారధి మీదుగా వెళ్ళ వలెను. ప్రకాశం బ్యారేజి మీదకు వాహనములు అనుమతించ బడవు.
5. పి.సి.ఆర్ జంక్షన్ నుండి ఫ్లై ఓవర్ మీదకు వాహనములు వినాయక గుడి వైపుకు అనుమతించ బడవు.
6. గద్ద బొమ్మ జంక్షన్ వైపు నుండి వినాయక గుడి వైపుకు వాహనములు అనుమతించ బడవు.
7. భవానీపురం నుంచి వచ్చిన వాహనాలు కుమ్మరిపాలెం నుండి నాలుగు స్థంబాల మీదుగా సితార మరియు టన్నల్ మీదుగా వెళ్లవలెను.
8. ఇతర జిల్లాల నుండి వచ్చే భవానీ భక్తులు వారి బస్సులతో వారధి, రాజీవ్ గాంధీ పార్క్ వద్దకు వచ్చి కనకదుర్గ ఫ్లై ఓవర్ మీదుగా లారీ స్టాండ్, స్వాతివద్ద ఎడమవైపుకు తిరిగి భవాని ఘాట్ నందు పార్క్ చేసుకొనవలెను.
9. పి.సి.ఆర్ వైపు నుంచి వచ్చు వాహనదారులు తుమ్మలపల్లి కళాక్షేత్రం మీదుగా గద్ద బొమ్మ, కాళేశ్వరరావు మార్కెట్, బి.ఆర్.పి రోడ్, గణపతి రావు రోడ్, కె.టి. రోడ్, చిట్టినగర్, సొరంగం, సితార మీదుగా విద్యాదరపురం, భవానీపురం వెళ్లవలయును. ఆర్.టి.సి. బస్సులు మార్కెట్ వరకూ మాత్రమే అనుమతించబడును.
10. పండిట్ నెహ్రూ బస్ స్టేషన్ నుండి కొండపల్లి, చిట్టినగర్, మిల్క్ ప్రాజెక్టు, భవానిపురం వైపుకు వెళ్ళు ఆర్.టి.సి. సిటీ బస్సులు పి.సి.ఆర్ మీదుగా-చల్లపల్లి బంగ్లా, ఏలూరు లాకులు, జి.యస్.రాజు రోడ్డు, బుడమేరు వంతెన, అజిత్ సింగ్ నగర్ ఫ్లై ఓవర్ , పైపుల రోడ్డు, వై.వి.రావు ఎస్టేట్ , సి.వి.ఆర్ ఫ్లై ఓవర్ మీదుగా రాకపోకలు జరుపవలయును .

భక్తుల యొక్క రద్దీకి అనుగుణంగా పై వాహనాల రాకపోకలను నియత్రించడం జరుగుతుంది.

కావున నగర ప్రజలు, వాహన దారులు భవానీ దీక్షా విరమణ సంధర్బంగా పై ట్రాఫిక్ మళ్ళింపులను గమనించి ట్రాఫిక్ పోలీసు వారికి సహకరించవలసినదిగా విజ్ఞప్తి.

--X--